SCAN ME

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 30 | శుక్రవారం, 19 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 30 | FRIDAY, JUNE 19, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు ?

- కెటిఆర్ సిరిసిల్లకు విజిటింగ్ టూరిస్ట్
- జనసేన చీఫ్ పవన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత తీవ్ర విమర్శలు

2



## ఈనెల 30న రైతు భరోసా

- ఖమ్మం జిల్లా మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా నిధులు విడుదల
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్, జూన్18 (వార్త వేదిక సూర్య):

ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ.2వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం మిగతా 2లో..

# కబ్జా నిరోధానికే హైడ్రా

## పార్కులు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు, పేదల జోలికి వెళ్లకుండా చర్యలు

### ఎవరు అడ్డుపడ్డా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం.. మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది

- మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం
- హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం
- గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం
- మొక్కను నాటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





రంగారెడ్డి, జూన్18 (వార్త వేదిక సూర్య):

ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏవి చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మిగతా 2లో..



## ఆక్వా ఫీడ్ ధరలు తగ్గించాలి

- కిలో ధర రూ.4వరకు తగ్గించిన వ్యాపారులు
- సిఎంతో ఆక్వా ఫీడ్ వ్యాపారుల భేటీ
- ఆక్వా, టొబాకో, మామిడి రైతుల సమస్యలపై ఏపీ సిఎం చంద్రబాబు సమీక్ష

2 లో..

# ఆర్టీసీ ఉద్యోగులకు 11% ఫిట్‌మెంట్

- జూలై 1 నుంచే అమలు
- గుర్తింపు సంఘాల ఎన్నిక ప్రక్రియ ప్రారంభం
- శంకర్ కుటుంబానికి రూ.కోటి పరిహారం
- కుటుంబంలో మరొకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు
- ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, జూన్18 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎసఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్ నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, మిగతా 2లో..



## రాయదుర్గం భూముల వేలంపై హైకోర్టు స్టే

- అందులో 5 ఎకరాలు తమవేనంటూ ఎస్‌బిఐ పిటిషన్
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు

2 లో..

## రామగుండంలో ఉత్పత్తి అయ్యే ఎరువులన్నీ రాష్ట్రానికే కేటాయించాలి

- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీకి వెళతాం
- ఒక్క మొక్కజొన్న గింజకూడా కొనని కేంద్రం
- రైతుబీమా పథకం కింద ఎల్ఐసికి బీమా మొత్తం చెల్లింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

హైదరాబాద్, జూన్18 (వార్త వేదిక సూర్య):

రామగుండం ఎరువులు పొందేలా కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తామని తెలం గాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రతి నెల రెండు లక్షల మెట్రిక్ టన్నుల యరియా ఇస్తామని అన్నారని.. కానీ హామీ ఇచ్చిన మేరకు కేంద్రం యరియా సరఫరా ఎం దుకు చేయట్లేదని ప్రశ్నించారు. గురువా రం సచివాలయంలో విడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. ఢిల్లీకి వెళ్లి సరిపడా యూరియా తెలంగాణకు ఇవ్వాలని కేం ద్రాన్ని కోరుతామని పేర్కొన్నారు. కేంద్రం ఎంఎస్పీ ప్రకటించి కొనుగోలు నుంచి త ప్పుకుంటుందని మంత్రి తుమ్మల విమ ర్శించారు. ఒక్క గింజ మొక్కజొన్నని కూ డా



కేందప్రభుత్వం ఎందుకు కొనలేదని నిలదీశారు. ఈ విషయాన్ని తెలంగాణ రైతాంగంపై కక్ష అనుకోవాలా అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్తామని స్పష్టం చేశారు. తొలకరి వర్షానికే విత్తనాలు వేస్తే రైతులు నష్టపోతారని చెప్పారు. రెండుసార్లు వర్షం పడితేనే సరిపడా తడి వస్తుందని.. అన్నదాతలు ఈ విషయాన్ని గమనించాలని మం త్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇకపోతే రైతు మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిం చే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యం త బాధ్యతతో అమలు చేస్తోందన్నారు. ఎలఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీ మియాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించింద న్నారు. ల్గతు బీమా పథకాన్ని నిలిపివేసిన ట్లు బీఆరఎస్ నాయకులు చేస్తున్న ప్రచా రం పూర్తిగా అసత్యమని మంత్రి తుమ్మల అన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఉప యోగపడే ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిన దాఖలాలు లేవని, మిగతా 2లో..

డా॥ ఆర్. మాధవరెడ్డి హాస్పిటల్
ప్రశాంత్ నర్సింగ్ హోమ్

మా వద్ద: గైనకాలజీ (స్త్రీల వైద్యనిపుణులు), జనరల్ సర్జరీ, లాప్రోస్కోప్ సర్జరీ స్పెషలిస్టులచే వైద్యం అందించబడును.
నొప్పులు లేకుండా నార్మల్ డెలివరీ చేయడం మా ప్రత్యేకత

- జనరల్ సర్జరీ
- అపెండిక్స్
- హెర్నియా
- హైడ్రోసిస్
- వరిబీజం
- ఫైల్స్ (అర్షమొలలు)
- సిజేరియన్
- థైరాయిడ్
- రొమ్ము గడ్డలు
- పిత్తాశయంలో రాళ్ళు (గాల్ బ్లాడర్)
- గర్భ సంచి వ్యాధులు
- ట్యూబెక్టమి
- ఫిషర్, ఫిస్టుల

పై సేవలకు అతి తక్కువ ఖర్చుతో చేయబడును.

24/7 EMERGENCY SERVICE

ఫార్మసీ, ల్యాబ్, ఇ సి జి సౌకర్యం కలదు.
మావద్ద: ప్రతిరోజు స్కానింగ్‌లు, ఆపరేషన్లు చేయబడును.

సెల్: 9666777547, 9966850255

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం 19 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 30
Follow:

## ఆర్టీసీ ఉద్యోగులకు 11శాతం ఫిట్‌మెంట్

(మొదటి పేజీ తరువాయి)

రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస‌ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఆధార్ ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి: సుప్రీం

న్యూఢిల్లీ, జూన్ 18: ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్ కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్ ను విచారించింది. ఈ పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభు త్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసు లు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువు గా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్ని కల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్‌లకు ఆధార్ కార్డును వినియో గిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమ ని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్.

# కబ్జా నిరోధానికే హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)



మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచి రండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.వి మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచరొసిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో కాలుష్యం కం టే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కా లుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు.హైడ్రా పేదల జోలికి వెళ్ళదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

## రామగుండంలో ఉత్పత్తి అయ్యే ఎరువులన్నీ
# రాష్ట్రానికే కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

పథకాలను నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర గత ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ, సాయిల్ హెల్త్ టెస్ట్, సబ్సిడీపై విత్తనాలు వంటి పథకాలను నిలిపివేయడమే కాకుండా స్టేట్ వాటాను విడుదల చేయకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను సైతం రైతులకు దూరం చేసిందని విమర్శించారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎలాంటి బేషజాలకు పోకుండా అమలు చేయడమే కాకుండా.. గత ప్రభుత్వం ఆపేసిన పథకాలను పునరుద్ధరిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 66,038 మంది రైతుల కుటుంబాలు రైతు బీమా పథకం ద్వారా లబ్ది పొందాయని మంత్రి తెలిపారు. ఆయా కుటుంబాల నామినీల ఖాతాల్లో మొత్తం రూ. 3301.90 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. 2023 డిసెంబర్ నుంచి ఆ ఏడాది ముగిసే వరకు 20,090 కుటుంబాలకు రూ.1,004.50 కోట్లు, 2024 సంవత్సరంలో 25,861 కుటుంబాలకు రూ.1,293.05 కోట్లు బీమా సాయంగా అందించినట్లు వివరించారు. 2025'26 సంవత్సరానికి రాష్ట్రంలో 42.16 లక్షల మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేసుకున్నారని, వీరందరికీ వర్తించేలా ఎలఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియం రూ.1,359.56 కోట్లను ప్రభుత్వం పూర్తిగా చెల్లించిందన్నారు. దీంతో 20,087 కుటుంబాలకు రూ.1004.35 కోట్లు బీమా సహాయంగా అంది, మరణించిన రైతు కుంటుబాలకు ఆర్థిక చేయత అందించడం జరిగిందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలు మానుకోవాలని మంత్రి హితవు పలికారు. రైతు మరణంతో దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి వారిని ఆర్థికంగా నిలదొక్క కొనే విధంగా రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.



## 30న రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆరఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇక వీబీ' జీ ఆరఏఎం జీ పై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు సీతక్క, తుమ్మల, ఉత్తమ్ ఉంటారు. దీనిపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాత.. జూన్ 25 లోపు ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అందజేయనుందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

## ఆక్వా ఫీడ్ ధరలు తగ్గించాలి

అమరావతి, జూన్18 (వార్త వేదిక సూర్య):

ఆక్వా ఫీడ్ ధర తగ్గించాలని తయారీ దారులను సీఎం చంద్రబాబు నాయుడు కోరడంతో వారు సానుకూలంగా స్పందిం చారు. దీంతో ఆక్వా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నిర్దేశిరచడంతో ఆ క్వా ఫీడ్ ధర కేజీకి రూ.4 తగ్గించేందుకు తయారీదారులు అంగీకరించారు. దీంతో కేజీ ప్రస్తుతం రూ.112 నుంచి రూ.108కి ఫీడ్ ధరలు తగ్గనున్నాయి. ఆక్వా, టొబా కో, మామిడి రైతుల సమస్యలపై గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులతోపాటు ఫీడ్ తయారీదారులతో ఆయన సమా వేశమయ్యారు. ధరల స్థిరీకరణలో భాగంగా ఆక్వా రైతులు, తయారీదారులతో కమిటీ వేయాలని ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. 20రోజుల్లో ఈ కమిటీ నివే దిక ఇవ్వాలని వారికి స్పష్టం చేశారు. అ నంతరం ధరపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో వ్యవసా య శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, ఉన్న తాధికారులు, ఆక్వా రైతులతోపాటు ఫీడ్ తయారీదారులు పాల్గొన్నారు. ఆక్వా సాగుకు యనిట్ విద్యుత్ రూ.1.50కే ఇవ్వడంపై ముఖ్యమంత్రికి రైతులు ధన్యవాదాలు తెలిపారు. గోదావరి జిల్లాలకే పరిమితమైన ఆక్వా సాగును శ్రీకాకుళం జిల్లా నుంచి నెల్లూరు జిల్లా వరకు తీర ప్రాంతం పొడవునా విస్తరించేలా చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతోందని ఈ సందర్భంగా రైతులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఫీడ్ ధరలు ఆరు సార్లు పెంచారని గుర్తు చేశారు. అయినా నాటి ప్రభుత్వం ధర తగ్గింపుపై చొరవ తీసుకోలేదని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు దృష్టికి ఆక్వా రైతులు తీసుకెళ్లారు. తాము ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించ లేదని.. ఇటీవల కొందరు రైతుల ముసుగులో రాజకీయం చేశారని సీఎంకు ఆక్వా రైతులు వివరించారు. 2019లో కేజీ ఫీడ్ ధర రూ.87.80 ఉంటే గత ప్రభుత్వం దిగిపోయే నాటికి అది రూ.107.80కి చేరిందని సీఎం చంద్రబాబుకు రైతులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫీడ్ ధర రూ.5.80 తగ్గించిందని రైతులు గుర్తు చేశారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకుని మరింత లాభాలు పొందేలా చర్యలు చేపట్టాలని రైతులకు సీఎం సూచించారు. లక్షలాది మంది ఆధారపడిన ఆక్వా రంగాన్ని పరిరక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో పొగాకు, మామిడి, ఆక్వా ధరలపై ఆయన ఉన్నతస్థాయి సవిక్ష నిర్వహించారు. పొగాకు మార్కెట్ పరిస్థితులపై, సంబంధిత రైతుల సమస్యలు, ధరల స్థిరీకరణపై చర్చించారు సీఎం. పొగాకు బోర్డు ప్రతినిధులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించారు. మామిడి రైతుల సమస్యలు, మార్కెటింగ్ అవకాశాలపై సవిక్షించారు. మామిడి దిగుబడులు, ధరల పరిస్థితులపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులు ఓ నివేదిక అందజేశారు. అదే విధంగా ఆక్వా రంగంలో ధరల హెచ్చుతగ్గులపైనా చర్చించారు సీఎం. రొయ్యలు, చేపల రైతుల సమస్యలపై ఈ సవిక్ష సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రొయ్యల ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతోనూ ఆయన భేటీ అయ్యారు. ఆక్వా ప్రాసెసింగ్ యనిట్లు, హ్యచరీల ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. వ్యవసాయం, ఉద్యానవన, మత్స్యశాఖల ఉన్నతాధికారులతో ఈ సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు?

- కెటిఆర్ సిరిసిల్లకు విజిటింగ్ టూరిస్ట్
- జనసేన చీఫ్ పవన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత తీవ్ర విమర్శలు

కరీంనగర్, జూన్18 (వార్త వేదిక సూర్య):

ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆరఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు. ఇకపోతే మాజీమంత్రి కేటీఆర్‌పై కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాకు వీకెండ్‌లో వచ్చి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో కవిత పర్యటించి. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత విడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నల నడ్డి విరిస్తే కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో సెస్ ఆగమాగం అయితే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. రైతు డిస్కంలపై ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు నోరెత్తలేదని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు డిస్కం కావాలో, వద్దో ఆయన ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నేరెళ్లలో అక్రమ ఇసుక సంపాదన కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ధ్వజమెత్తారు. నేరెళ్ల బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పుకొచ్చారు. నేరెళ్ల ఇసుక బాధితుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా వచ్చి.. నేరెళ్ల బాధితుల ఓట్లతో బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని కవిత పేర్కొన్నారు.

## రాయదుర్గం భూముల వేలంపై హైకోర్టు స్టే

హైదరాబాద్, జూన్18 (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ రాయదుర్గం భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. మడు వారాల పాటు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ప్రతివాదులను న్యాయస్థానం ఆదేశించింది. రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లోని భూమికి ఇటీవల వేలం నిర్వహించారు. ఈ స్థలాన్ని ఎకరాకు రూ.237కోట్ల చొప్పున గౌరా వెంచర్స్ కొనుగోలు చేసింది. అయితే, ఆ భూమిలో 5 ఎకరాలు తమదేనంటూ హైకోర్టును ఎస్బీఐ బ్యాంక్ ఆశ్రయించింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. సర్వే నెంబర్ 83/1లోని 5 ఎకరాల భూమి తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాయదుర్గం భూముల వేలంపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ చేసింది. రాయదుర్గంలోని పన్మక్తలో టీజీఐఐసీ జరిపిన భూముల వేలంపై ఇటీవల ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములు తమవేనంటూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వేలంపై స్టే విధించింది. ఇటీవల జరిగిన వేలంలో అక్కడ ఎకరం రూ.237 కోట్లు పలికిన సంగతి తెలిసందే. సర్వే నం.83/1లో ఐదు ఎకరాల భూమిపై హక్కులు కోరుతూ ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. మే 6న జారీ చేసిన వేలం నోటిఫికేషన్‌తోపాటు తదనంతరం జరిగిన భూ విక్రయాన్ని, తమ వినతిపత్రాన్ని తిరస్కరిస్తూ మే 20న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ ఎస్‌బీఐ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది. రాయదుర్గంలో ఎస్‌బీహెచ్‌కు 2010లో ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించగా ఇందుకోసం రూ.13.33 కోట్లను చెల్లించింది. ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనం కాగా, గతంలో ఈ స్థలంలో ఉన్న రెండు ఏటీఎంలను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. 2020లో గత ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేయగా ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ.. ఎస్‌బీఐ అభ్యర్థనను పునఃపరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం 2024లో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ కేటాయింపును రద్దు చేయడంతో ఎస్‌బీఐ మరోసారి హైకోర్టును ఆశ్రయించింది.

# నెత్తురోడిన రహదారులు

- వేర్వేరు ప్రమాదాల్లో 8మంది మృతి
- మేడ్చల్ వద్ద ప్రమాదంలో ముగ్గురు మృతి
- వరంగల్ రహదారి ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

హైదరాబాద్, జూన్ 18 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. హైదరాబాద్ 'వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు.. టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా.. తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సవిపంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు డ్రైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్.. పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లి'మురహరిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కారులో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వికారాబాద్‌జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి వద్ద బైక్‌ను టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మోమిన్‌కలాన్‌కు చెందిన జావీద్‌పాషా (30) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు, డీసీఎం వ్యాన్ సిరిసిల్ల బైపాస్‌పై ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అభిషేక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారిది జగిత్యాలగా తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.






## మహిళా శక్తి క్యాంటీన్లు, బ్యాంక్ లింకేజీలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం

**- స్వయం సహాయక సంఘాల బలోపేతంపై దృష్టి.. యూసీడి బృందంతో జోనల్ కమిషనర్ సమీక్ష**

రాజేంద్రనగర్, జూన్ 18 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో యూసీడి బృందం (ప్రాజెక్ట్ ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్ల)తో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వేగవంతం చేయడం, బ్యాంక్ లింకేజీల పురోగతి, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అమలుపై విస్తృతంగా చర్చించారు.కొత్త ఎస్ హెచ్ జి గ్రూపుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిన జోనల్ కమిషనర్, నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే బ్యాంక్ లింకేజీలను మరింత మెరుగుపరచడంతో పాటు మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టి, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్‌లో ఘనంగా 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట'

**- చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన కాలనీ పెద్దలు**
**- ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

రాజేంద్రనగర్, జూన్ 18 ( వార్త వేదిక సూర్య ) :





స్థానిక మార్కండేయ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ రత్న ఆధ్వర్యంలో "అమ్మ మాట - అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని కాలనీ వాసులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నూతన విద్యా సంవత్సరానికి గానూ చిన్న పిల్లల చేరికల (అడ్మిషన్ల) మహోత్సవాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి పగిడిమర్రి సూర్యనారాయణ, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీడెం రమేష్, శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు గద్దె కృష్ణ, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్, సంఘ సభ్యులు యాదగిరి, భాస్కర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేంద్రంలో చేరిన నూతన విద్యార్థులకు అతిథులు సాంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం చేయించి, విద్యాకుసుమాలను నూతన తరగతుల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలకు, వారి ఉజ్వల భవిష్యత్తుకు అంగన్‌వాడీ కేంద్రాలే తొలి పునాది అని కొనియాడారు.
ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా.. ఆటపాటలతో కూడిన నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను (ప్రీ-స్కూల్) అందిస్తోంది. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయి. తల్లిదండ్రు లందరూ తమ పిల్లలను ప్రభుత్వ అంగన్‌వాడీల్లో చేర్పించి, ఈ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలి. అని వారు పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ రత్న మాట్లాడుతూ.. కేంద్రంలో పిల్లల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కాలనీ ప్రతినిధులకు, తల్లులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ డివిజన్లో ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన



సికింద్రాబాద్, జూన్ 18(వార్త వేదిక సూర్య)
మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు గురువారం బౌద్ధనగర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అధ్వర్యంలో డివిజన్ పరిధిలో ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ..ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించుకోవడం, సవరణలు చేయించుకోవడం
కొత్త ఓటర్లను నమోదు చేయించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన మార్పులు చేయించేందుకు మార్గనిర్దేశనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయుకులు పాక సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దమ్మని శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్, జూన్ 18 (వార్త వేదిక సూర్య):



కుత్బుల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు,డీసీసీ ఉపాధ్యక్షులు బుయ్యని శివ కుమార్,డీసీసీ మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి,అవిజే జేమ్స్ సిద్దనోల సంజీవరెడ్డి,లక్ష్మా రెడ్డి, రషీద్, మైసిగారి శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్,సంతోష్ ముదిరాజ్ ,లాయక్, అజయ్, ప్రవీణ్ ముదిరాజ్ రంగన్న, మధుసూదన్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## మోడీ నాయకత్వంలో భారత్‌కు నూతన దిశ



**బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ**

దేవరకొండ, జూన్ 18 ( వార్త వేదిక సూర్య ):-
భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజయవంతంగా 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా సేవలందించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేవరకొండ మండల శాఖ నేనావత్ రాము నాయక్ అధ్యక్షతన మండల సమావేశం ఘనంగా నిర్వహించబడింది.
ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ గారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ వేదికపై విశిష్ట స్థానం సంపాదించిందన్నారు. గత 12 సంవత్సరాల్లో పేదలు, రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. దేశ రక్షణ, ఆర్థికాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఉజ్వల, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందారని పేర్కొన్నారు.
ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవించే స్థాయికి తీసుకువెళ్లిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిదేనని అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా "వికసిత్ భారత్ -- 2047" దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.
రాబోయే రోజుల్లో కూడా పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు
ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నేనావత్ వినోద్ రాథోడ్ , చండీశ్వర్ ,నీలం తిరుపతయ్య,బొడ్డు పల్లి అంజి,ప్రధాన కార్యదర్శి, వి.రవీందర్,గిరి, సావిత్రి మండల ఉపాధ్యక్షులు , దస్రు, శంకర్ ,జయరాం , లచ్చిరాం ,వెంకట్ బాలస్వామి ,అంజి, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## శ్రీ మల్లికార్జున నగర్‌లో రోడ్ల గుంతలు, దోమల బెడద

**- జీహెచ్ఎంసీకి వెల్ఫేర్ అసోసియేషన్ వినతి**

రాజేంద్రనగర్, జూన్ 18 ( వార్త వేదిక సూర్య ) :
మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడా ప్రాంతంలోని శ్రీ మల్లికార్జున నగర్ బస్తీలో రోడ్లపై గుంతలు అధికంగా ఏర్పడటంతో పాటు అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం శ్రీ మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడికే మహేందర్, ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో అత్తాపూర్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.
బస్తీలోని రోడ్లను పరిశీలించి గుంతలను వెంటనే పూడ్చివేయడంతో పాటు ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ప్రాంతంలో ఉన్న బుల్బుల్‌కుంట చెరువు పరిసరాల్లో మురికినీరు నిల్వ ఉండటంతో దోమల సమస్య తీవ్రంగా పెరిగిందని తెలిపారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారానికి కనీసం రెండు సార్లు ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. స్థానికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## వడత్య బిచ్చ నాయక్ మృతి బాధాకరం

**-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ జూన్ 18 (వార్తా వేదిక సూర్య ):-



దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వడత్య తండాకు చెందిన వడత్య బిచ్చ నాయక్ మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం వడత్య తండాలో బిచ్చ నాయక్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిచ్చ నాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిచ్చ నాయక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు

## ఆంగోత్ దేవుడు నాయక్ దశ దిన కర్మ లో పాల్గొన్న బీ ఆర్ యస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ జూన్ 18 (వార్త వేదిక సూర్య):-



దేవరకొండ మండలం లోని కర్నాటి పల్లి గ్రామం కేశ్య తండా కి చెందిన బీ ఆర్ య స్ పార్టీ కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి ఆంగోత్ సంతోష్ నాయక్ గారి తాత ఆంగోత్ దేవుడు నాయక్ దిన కర్మ లో పాల్గొన్న బీ ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ దేవుడు నాయక్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు

## "విద్యయే విజ్ఞానానికి తొలిమెట్టు, అక్షర జ్ఞానమే ఆ విద్యకు పునాది"



సికింద్రాబాద్, జూన్ 18(వార్త వేదిక సూర్య)
"విద్యయే విజ్ఞానానికి తొలిమెట్టు, అక్షర జ్ఞానమే ఆ విద్యకు పునాదాని" మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పున : ప్రారంభమైన సందర్భంగా గురువారం గ్యాస్మండి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై పిల్లలతో కలిసి అక్షర అభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.."అక్షరం జ్ఞానాన్ని ఇస్తుంది.. జ్ఞానం వినయాన్ని ఇస్తుంది.. వినయం మనిషిని ఉన్నతుని చేస్తుందాని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, సంగీత, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు స్వరూప, ఉపాధ్యాయులు మంజుల, ఇంచార్జి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును వినయోగించుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

సికింద్రాబాద్ , జూన్ 18(వార్త వేదిక సూర్య)
ఓటు హక్కును వినయోగించుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. గురువారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ విజయ డెయిరీ లేన్ పలు ప్రాంతాల్లో పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఓటు హక్కును పొందడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా ధర్మాన్ని కాపాడే ఎ యొక్క అవకాశాన్ని మనం వదలకూడదు. ఓటు కూడా అలాంటి అవకాశమే మీ ఓటు నమోదు చేసుకోండి తప్పక ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేయండని కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 18 ( వార్త వేదిక సూర్య ):-
కొండమల్లేపల్లి మండలం, ఫకీర్‌పురం గ్రామానికి చెందిన "రావుల వెంకన్న -- ముత్యాలమ్మ" గార్ల కుమారుడి వివాహ వేడుక చిన్న అడిశర్లపల్లి గ్రామంలోని ధన్వి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది ఈ వివాహ వేడుకకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వధూవరులు జీవితాంతం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, పరస్పర ప్రేమాభిమానాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను అభినందించి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు


www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
జూన్ 19, 2026
సంపుటి : 2 సంచిక : 30
Follow:

# చిన్నారి శాస్త్ర మహీ ప్రతిభకు శ్రీరంగం ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహకార చేయూత

### వ్యక్తిగత విజయంతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడే పౌరులుగా పిల్లలు ఎదగాలి

### శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం

**కూకట్ పల్లి, జూన్ 18 (వార్త వేదిక సూర్య) :** నేటి సమాజంలో పాశ్చాత్య దేశాల సంప్రదాయాల వైపు చూస్తున్న వేళ, చిన్నారులకు ఆధ్యాత్మికతవైపు అడుగులు వేసేలా ప్రయత్నం చేస్తున్న జంగాల రాజేష్ నవ్య దంపతుల కుమార్తె శాస్త్ర మహీ చిన్న వయసు నుండే భక్తి మార్గంలోకి వెళుతున్నచిన్నారికి అందరూ అభినందనలు తెలుపుతున్నారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను కనబరిచిన నాలుగేళ్ల బాలిక అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఇటీవల ఆన్లైన్లో హనుమాన్ చాలీసా పోటీ పెట్టగా హనుమంతుడిపై అపార భక్తిని చాటుతూ కేవలం నాలుగు నిమిషాలలోనే చాలీసాను ఎలాంటి తడబాటు లేకుండా పూర్తి హనుమాన్ చాలీసాను అనర్గళంగా పారాయణం చేసి ప్రశంసలు అందుకుంది. వివిధ రంగాలలో చదువులో, ఆటల్లో, నాట్యంలో ప్రావిణ్యం పొందిన చిన్నారి శాస్త్ర మహీ ప్రతిభకు




శ్రీరంగం ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహకార చేయూత నగదు రూపంలో మాదాపూర్ లోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ చదువుతో పాటు పిల్లలలోని సహజ ప్రతిభను వెలికితీయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించాలని అన్నారు. కష్టపడితే ఏదైనా సాధ్యమని, విజయానికి పట్టుదలే పునాది అని, పిల్లలు సమాజంలో ఎంత ఎదిగితే అంత తల్లితండ్రులు సంతోషిస్తారని పిల్లలు కూడా సమాజంలో గౌరవం పొందుతారని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని చిన్నారి శాస్త్ర మహీని స్వయంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






# ఎన్టీఆర్ నగర్ లో డ్రైనేజీ నీరు పొంగిపొర్లడంతో ఇబ్బందులు పడుతున్న స్థానిక కాలనీవాసులు

### సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జూన్ 18 (వార్త వేదిక సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ చాలీస్ మకాన్ రోడ్డులో డ్రైనేజ్ సమస్య ఏర్పడి కొన్ని మ్యాన్ హోల్స్ నుండి డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన వెంకటేష్ గౌడ్ ఆయా కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ జలమండలి అధికారులతో ఫోన్లో మాట్లాడి డ్రైనేజ్ నీరు రోడ్డు మీద పొంగుతున్న సమస్యను వెంటనే డ్రైనేజ్ లైన్స్ శుభ్రం చేసి తాత్కాలికంగా పరిష్కరించాలని కోరారు. చాలీస్ మకాన్ డ్రైనేజ్ శాశ్వత పరిష్కారంగా ఇంతకుముందే నూతన డ్రైనేజ్ లైన్ నిర్మాణం కొరకు అర్జి పెట్టడం జరిగిందని, విషయాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి నూతన డ్రైనేజ్ లైన్ ను మంజూరు చేయించి, త్వరలో పనులు ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి హెచ్.భాస్కర్, యాదగిరి, ఖలీమ్, మహేష్, యాస్మిన్, శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు చట్టపరమైన హక్కులు రిజర్వేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులు

### బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, జూన్ 18 (వార్త వేదిక సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ గాంధీబొమ్మ కమ్యూనిటీ హాల్లో జి ఎల్ ఆర్ ఏ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల హక్కులు, చట్టాలు, వారి అధికారాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులని, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, చట్టపరమైన హక్కులు, రిజర్వేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దివ్యాంగుల అభివృద్ధి, సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే దివ్యాంగులు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని, తమ హక్కుల పరిరక్షణ కోసం చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పట్ల సానుభూతితో కాకుండా గౌరవభావంతో వ్యవహరించాలని, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు మొహమ్మద్ ఖాజా, దేవులపల్లి కృష్ణమూర్తి, వెంకటేష్ గౌడ్, నర్రా దేవేందర్ రెడ్డి రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, చింతల జ్యోతి, సందీప్ సోషల్ వర్కర్ మెఘులత ఎన్ పి ఆర్ డి సంస్థ అధ్యక్షులు వెంకట్, సంస్థ ప్రతినిధులు, తోపాటు జీపీ సబితా రాణి, కో ఆర్డినేటర్ ఆర్. సతీష్, అసిస్టెంట్ ఉమా, మల్లేష్, కమ్యూనిటీ వాలంటీర్లు, దివ్యాంగుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను రవీందర్ రెడ్డి అభినందించారు.

# 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే వరకు కాంగ్రెస్ నీ వదిలిపెట్టేదేలేదు




### నిరుద్యోగులపై అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలి - నిరుద్యోగ JAC

**సోమాజిగూడ ప్రెస్ క్లబ్, జూన్ 18 ( వార్త వేదిక సూర్య ):** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఖరి, ఉద్యోగాల భర్తీలో జరుగుతున్న జాప్యం, నిరుద్యోగులపై నమోదవుతున్న కేసుల అంశాలపై సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిరుద్యోగ నాయకులు, విద్యార్థి ప్రతినిధులు, నిరుద్యోగ జేఏసీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, పారదర్శకమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పినా, ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదని ఆరోపించారు. ఉద్యోగాల కోసం లక్షలాది మంది యువత సంవత్సరాలుగా సిద్ధమవుతున్నప్పటికీ, నోటిఫికేషన్లు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అన్నారు.

నిరుద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా నిర్వహించాలనుకున్న ఆత్మీయ సమ్మేళనాలను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు. శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులు, నిరుద్యోగులపై అక్రమ కేసులు నమోదు చేయడం అత్యంత బాధాకరమని, ప్రభుత్వం ప్రజల గొంతును అణచివేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం వల్ల లక్షలాది మంది యువత భవిష్యత్తు అయోమయంలో పడిందన్నారు. ప్రతి సంవత్సరం వయోపరిమితి దాటిపోతున్న అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, అందువల్ల ఏజ్ రిలాక్సేషన్ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిరుద్యోగుల ఆందోళనలను అణచివేయడం కాకుండా, వారితో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

నిరుద్యోగుల డిమాండ్లు న్యాయమైనవేనని, వాటిని ప్రభుత్వం వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లాల వారీగా ఆందోళనలు, భారీ ధర్నాలు, ర్యాలీలు, చలో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు:**

19,000 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి.

అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల వివరాలను వెల్లడించి, పారదర్శకమైన వార్షిక జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి.

నిరుద్యోగులు, విద్యార్థులపై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి.

ఉద్యోగార్థులకు తగిన ఏజ్ రిలాక్సేషన్ కల్పించాలి.

పెండింగ్లో ఉన్న అన్ని నియామక ప్రక్రియలను వేగవంతం చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలి.

ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వం నిరుద్యోగ సంఘాలతో చర్చలు జరిపి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలి.

చివరగా, ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగ యువతతో చర్చలు ప్రారంభించి సమస్యలకు పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలను నిర్వహిస్తామని నిరుద్యోగ నాయకులు హెచ్చరించారు. నిరుద్యోగ యువత హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ఉద్యోగాల భర్తీ జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

ఈ ప్రెస్ మీట్ ముగిసిన వెంటనే జీూజ నాయకులు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఉన్న నిరుద్యోగ నాయకులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ప్రసన్న హరికృష్ణ, విట్టల్, మోతిలాల్, అస్మా, ప్రశాంతి, రవి, వంశీ, భరత్, బాలకోటి, రాజు, మహేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎరువుల ధరలు తగ్గించాలి

**చౌటుప్పల్, జూన్ 18 వార్తా వేదిక సూర్య**



భారీగా పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. గురువారం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే సబ్సిడీలకు కోతవిదించి ఎరువుల ధరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్న కేంద్ర పాలకులకు వ్యతిరేకంగా రైతులు సమీకృతులై ఎరువుల ధరలు తగ్గించే వరకు పోరాడాలని పశ్యపద్మ పిలుపునిచ్చారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో రైతులు కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేక నాటిన పత్తి విత్తనం మొలకెత్తుతదా లేదా అని రైతులు దిగులు పడుతున్నారని తెలిపారు. వ్యవసాయ అధికారులు ఎక్కడికక్కడ గ్రామ స్థాయిలో ఎల్ నినో ప్రమాదాన్ని రైతులకు విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా చైతన్యవంతం చేయాలని డిమాండ్ చేశారు.




## విద్యార్థి నాయకుల నిర్బంధాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపలేదు

### బిఆర్ఎస్వీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షులు వాడపల్లి నవీన్..

నల్లగొండ బ్యూరో, జూన్ 18 (వార్తా వేదిక సూర్య )



నేడు నిరుద్యోగ విద్యార్థులు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్వీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షులు వాడపల్లి నవీను ను ఉదయం 5 గంటల సమయంలో ఇంటి వద్ద అరెస్టు చేసి నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఎం.జి యూనివర్సిటీ బిఆర్ఎస్వి అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలు, 20 వేల పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగులు హైదరాబాద్ కేంద్రంగా ఆందోళన కార్యక్రమం చేపడుతుంటే విద్యార్థులకు నిరుద్యోగులకు సమాధానం చెప్పలేక విద్యార్థి నాయకులను అక్రమంగా పోలీస్ స్టేషన్లో నిర్బందించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో యూనివర్సిటీ కేంద్రంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు.

## ముగిసిన బ్రహ్మనాయుడు కస్టడీ

### కోర్టుకు తరలించిన పోలీసులు

హైదరాబాద్,జూన18 (వార్తా వేదిక సూర్య )

ఫేక్ జీవో కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కస్టడీ పూర్తయ్యింది. మదురోజుల కస్టడీ ముగియడంతో బొల్లా బ్రహ్మనాయుడిని రంగారెడ్డి జిల్లా కోర్టుకు పోలీసులు తరలించారు. బ్రహ్మనాయుడిని సైబరాబాద్ ఈవోడబ్ల్యూ అధికారులు మదు రోజులపాటు కస్టడీకి తీసుకొని విచారించారు. అయితే కస్టడీలో పోలీసులకు మాజీ ఎమ్మెల్యే ఏమాత్రం సహకరించనట్లు తెలుస్తోంది. ఏ ప్రశ్న అడిగినా 'తెలియదు, గుర్తులేదు' అనే సమాధానాలు చెప్పినట్లు సమాచారం. రూ.1000 కోట్ల భూమిని అక్రమంగా కొట్టేయాలని బ్రహ్మనాయుడు ఎ-లాన్ చేసినట్టు ఈవోడబ్ల్యూ అధికారుల విచారణలో వెల్లడైంది. భూమిని కొట్టేసేందుకు బ్రహ్మనాయుడు రూ.8 కోట్లు సమకూర్చినట్లు అధికారులు గుర్తించారు. దీనిపైనే ప్రశ్నలు వేయగా.. మాజీ ఎమ్మెల్యే సమాధానాలు దాటవేసినట్లు తెలుస్తోంది. మరికొన్ని ప్రశ్నలకు మౌనంగా ఉంటూ తనకేం తెలియదని బుకాయించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఐదుగురు నిందితులు కస్టడీలో వెల్లడించిన వివరాలను ఆధారంగా చేసుకొని బ్రహ్మనాయుడిని అధికారులు ప్రశ్నించారు. 'వారు చెప్పిన సమాధానాలకు నాకు ఎలాంటి సంబంధం లేదు' అని పోలీసుల ముందు బ్రహ్మనాయుడు బుకాయించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.

## ఫీజు రియంబర్స్మెంట్ కోసం ఆందోళన

### బీఆరఎస్వీ విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్ట్

సూర్యాపేట,జూన18(వార్తా వేదిక సూర్య)

ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆరఎస్వీ విద్యార్థి సంఘం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వేకువజాము నుంచే బీఆరఎస్వీ విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. బీఆరఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ క్లలెట్లపల్లి శోభన్ బాబుతో పాటు విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి సూర్యాపేట పోలీస్ స్టేషన్కు తరలించారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తూ విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని శోభన్ బాబు మండిపడ్డారు. ప్రశ్నించినా, నిలదీసినా కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. కేసులకు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హావిలు, ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు నిరంతరం ప్రజల తరపున ప్రశ్నిస్తామన్నారు.

## మహిళా డిగ్రీ కాలేజీలో ప్రవేశాలు

### 21వ తేదీలోపు దరఖాస్తుకు ఆహ్వానం

నల్లగొండ,జూన18(వార్తా వేదిక సూర్య ):

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండ, డిగ్రీ మొదటి సంవత్సరం వివిధ కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం అడ్మిషన్లు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పవిత్ర వాణి కర్ష తెలిపారు. కళాశాలలో వివిధ కోర్సుల్లో విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీ లోపు కళాశాలలో సంప్రదించాల్సిందిగా సూచించారు. ఆసక్తి గల ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు పదో తరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమో, 2026 జనవరి తర్వాత పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ జిరాక్స్, ఇంటర్మీడియట్ టీసీతో పాటుగా రెండు సెట్ల జిరాక్స్ కాపీస్ తో నేరుగా కళాశాలలో హాజరై అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10:00 నుండి సాయంత్రం 4 గంటల వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు

# నిరుద్యోగలును మోసం చేసిన రేవంత్

### ఉద్యోగాల పేరుతో ఆశపెట్టి చేతులెత్తారు

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

వరంగల్,జూన18(వార్తా వేదిక సూర్య):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థి, నిరుద్యోగులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దేందుకు బీఆరఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి చే ప్రత్యేకంగా రూపొందించిన యాపస్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, గండ్ర రమణా రెడ్డి చేతుల విదుగా హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని శాఖల్లో కలిపి లక్షా 67 వేల ఉద్యోగాలు ఇచ్చింది. పరోక్షంగా ప్రయివేటు రంగంలో స్వాతంత్య భారత దేశంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగాలు కల్పించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఉన్న ప్రయివేటు కంపెనీలు తరలి వెళ్లే పరిస్థితి వచ్చి ఎక్కడా ఉద్యోగ కల్పన జరగడకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రతి రెండేళ్లకోసారి పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేసుకోవడం బీఆరఎస్ ప్రభుత్వంలో ఒక అనవాయితీగా ఉండేది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలల కావొస్తున్నా ఒక్క పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని మండిపడ్డారు. విద్యారంగాన్ని సైతం నిర్వీర్యం చేసే కుట్ర సాగుతుంది. ఇప్పటి వరకు ఏ ఒక్క యనివర్సిటీలో కూడా అధ్యాపక పోస్ట్ లు భర్తీ చేయడం లేదు. ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి అని నోటికొచ్చిన హావి ఇచ్చి అధికారంలోకి రాగానే ప్లేట్ పిరాయించారని మండిపడ్డారు.

నిరుద్యోగులకు బీఆరఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఉన్నత విద్యావంతుడు నిరుద్యోగ యువత సమస్యలు నిత్యం వారు పడే కష్టాలు చూసే వ్యక్తి కాబట్టి వి అందరి కోసం యాప్ ను రూపొందించిన ఉచితంగా వికు అందించడం నిజంగా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆరఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రొఫెసర్ తిర్నారి శేషు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్, ప్రముఖ న్యూరో వైద్యులు నవీన్ ఉన్నారు.

# హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

### నేడు ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్

హైదరాబాద్,జూన్ 18 (వార్తా వేదిక సూర్య):

నగరంలో జనసేన తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు మల్కం చెరువు సవిపంలోని పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారు. ఈ నూతన కార్యాలయంతో తెలంగాణలో పార్టీ విస్తరణకు పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టనున్నారని తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఇప్పటికే రాష్ట్రంలోని జనసైనికులు, వీరమహిళలు, నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా జనసైనికులు తరలి వస్తారని నేతలు అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో జనసేన కార్యకలాపాలకు ఈ నూతన కార్యాలయం కేంద్రంగా మారనుందనే ప్రచారం సాగుతోంది. ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు తర్వాత.. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, చేరికలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోకస్ చేస్తారని తెలుస్తోంది.

# ఎపి మద్యం కుంభకోణం కేసు

### మాజీమంత్రి కారుమరి కుమారుడు సునీల్ అరెస్ట్

### 14 రోజుల రిమాండ్

### విధింపు..చంచల్‌గూడకు తరలింపు

హైదరాబాద్,జూన్ 18 (వార్తా వేదిక సూర్య):

ఏపీలో వైకాపా హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణంలో అరెస్టయిన మాజీ మంత్రి కారుమరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్‌కు నాంపల్లి కోర్టు రిమాండ్ విధించింది. 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం సునీల్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అంతకుముందు కోర్టులో ఈడీ, సునీల్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఈడీ తరఫున పీపీ వాదించారు. వైకాపా ప్రభుత్వంలో సునీల్ తండ్రి నాగేశ్వరరావు పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నారని పీపీ కోర్టుకు తెలిపారు. తండ్రి పలుకుబడితో సునీల్ మద్యం రవాణా కాంట్రాక్టులు దక్కించుకుని భారీగా లబ్ది పొందినట్లు ఆధారాలను ఈడీ సేకరించిందన్నారు. కుటుంబసభ్యుల మధ్య రూ.7 కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఈడీ గుర్తించిందని చెప్పారు. సుదర్శన కన్‌స్ట్రక్షన్‌కు చెందిన సందీప్, ప్రతాప్‌రెడ్డికి మద్యం రవాణా కాంట్రాక్ట్‌లు వచ్చాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కాంట్రాక్టులు ఇప్పించినందుకు సుదర్శన కన్‌స్ట్రక్షన్ నుంచి రూ.28 కోట్ల మేర సునీల్‌కు ముడుపులు అందాయని పీపీ తెలిపారు. కేసులో లోతైన దర్యాప్తు జరుగుతోందని.. సరైన సమయంలో ఆధారాలను సమర్పిస్తామన్నారు. మద్యం రవాణా కుంభకోణంతో ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్ల నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. వాదనల అనంతరం సునీల్‌కు 14 రోజుల రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్ రోగికి యశోదలో అరుదైన శస్త్రచికిత్స




నల్లగొండ బ్యూరో, జూన్ 18 (వార్తా వేదిక సూర్య )

మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన అత్యవసర శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్, బహుళ అవయవ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 55 ఏళ్ల రోగి ప్రాణాలను కాపాడినట్లు మలక్పేట యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వెంకట శ్రీపతి , గుప్త శశిధర్ రెడ్డి తెలిపారు .

జిల్లా కేంద్రంలోని శాలిని రెసిడెన్సులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా లోని చిట్యాలకు చెందిన వుయ్యాల నర్సింహ అనే రోగి గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు దిగువ భాగ నొప్పి,వణుకులతో కూడిన జ్వరం, ఆకలి లేకపోవడం,మల విసర్జన కాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. ఇతర ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ అప్పెండిక్స్ శస్త్రచికిత్స అనంతరం పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. సమగ్ర వైద్య పరీక్షలు, స్కానింగ్, ల్యాబ్ పరిశోధనల అనంతరం రోగికి సెప్సిస్ విత్ ఎం. ఓ. డి.ఎస్ , సీకల్ పర్ఫొరేషన్ (పేగు చీలిక), అప్పెండిక్యులర్ అబ్సెస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. రోగి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే అత్యవసర శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అత్యంత అరుదైన అత్యాధునిక అత్యవసర శస్త్రచికిత్స కావడంతో డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఆధ్వర్యంలో రోగికి ఎమర్జెన్సీ ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ, రైట్ హేమికోలెక్టమీ ,ఇలియోట్రాన్స్‌వర్స్ సైడ్-టు-సైడ్ అనాస్టమోసిస్

ఈ శస్త్రచికిత్సను జనరల్ అనస్థీషియా కింద విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రోగికి డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు ఉండటంతో చికిత్స మరింత క్లిష్టమైంది. మల్టీడిసిప్లినరీ వైద్య నిర్వహణ, నిరంతర పర్యవేక్షణతో రోగి ఆరోగ్యంగా కోలుకున్నాడు. మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక జీర్ణాశయ శస్త్రచికిత్స నైపుణ్యం, అత్యవసర క్రిటికల్ కేర్ సేవలు, సమన్వయ వైద్య విధానానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. తెలంగాణలో అత్యాధునిక గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సలు, ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్,మినిమల్లి ఇన్వేసివ్ ప్రొసీజర్లలో యశోదా ఆసుపత్రి అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. అత్యాధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, వరల్డ్ క్లాస్ ఐసీయూ సదుపాయాలు, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం సహకారంతో ప్రాణాపాయ పరిస్థితులను కూడా వేగంగా, సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. క్లిష్టమైన కేసులను విజయవంతంగా నిర్వహించడం ద్వారా రోగి-కేంద్రిత వైద్య సేవలు, అత్యాధునిక సాంకేతికత, మానవీయ వైద్య సంరక్షణ అందించడంలో యశోదా ఆసుపత్రులు తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ కళాధర్ ఏనుగు వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 18 (వార్తా వేదిక సూర్య):-

కొండమల్లెపల్లి మండలం, రామునిగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని రామావత్ మంగ్తా గారి కుమార్తె వివాహ వేడుకలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి క్షేమసమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో



ప్యాక్స్ ( పిఎసిఎస్ ) చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంగీత సురేష్, మాజీ సర్పంచ్ అరుణ సక్రు నాయక్, కోలుముంతల పహాడ్ సరస్వతి రవి నాయక్, బజార్ అధ్యక్షుడు లాలునాయక్, మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, జేమ్లా నాయక్, రమేష్, దన్కోటి, మంగులాల్, చందర్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో 'మహిళా శక్తి క్యాంటీన్

### పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,జూన్ 18 (వార్తా వేదిక సూర్య):

మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉద్యోగుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన 'మహిళా శక్తి క్యాంటీన'ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం సందర్శించి, పరిశీలించారు. క్యాంటీన్ ఏర్పాటుకు అయిన మొత్తం ఖర్చు, అక్కడ ఉద్యోగులకు కల్పించిన వివిధ రకాల వసతులు, మౌలిక సౌకర్యాల గురించి ఆ సంస్థ సీఎండీ జితేష్ వి పాటిల్‌ను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబన, ఉద్యోగులకు పరిశుభ్రమైన ఆహారం అందించడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి.. ఉద్యోగులకు, సందర్శకులకు ఎల్లప్పుడూ సరసమైన ధరలకే నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. అనంతరం క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన మెనూ బోర్డును, ధరల పట్టికను ఆయన నిశితంగా పరిశీలించారు. కార్యక్రమంలో సింగరేణి సిఎండి జ్యోతి బుద్ధ ప్రకాష్ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు డైరెక్టర్ కమర్షియల్ చక్రపాణి, గారు డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ఐటి శివాజీ , డైరెక్టర్ ఆపరేషన్స్ ఔ.నరసింహా , డైరెక్టర్ ఫైనాన్సు కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం

### - ప్రభుత్వ ఆసుపత్రిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

దేవరకొండ జూన్ 18 (వార్తా వేదిక సూర్య ):-

దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నిర్వహించిన మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమంలో భాగంగా 20వ వార్డులో విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వార్డులోని స్థానిక సమస్యలను పరిశీలించి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు

పర్యటనలో భాగంగా వార్డులో ఇళ్లులేని నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే మురికి కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను పరిశీలించి వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు

అనంతరం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నగరాభివృద్ధి నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని తెలిపారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేవలం ఒక వార్డు మాత్రమే కాకుండా దేవరకొండ మున్సిపాలిటీ మొత్తం పరిశుభ్రంగా, అందంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ గారు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 18 ( వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ మండలంలోని కట్టకొమ్ము తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సభావట్ తండాకు చెందిన సభావట్ రమేష్ శారదా దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు

ఈ సందర్భంగా నూతన గృహంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు

అనంతరం గృహ యజమానులను అభినందించి, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి పాండు నాయక్, ఉప సర్పంచ్ లక్ష్మి గోవింద్ నాయక్, వార్డు మెంబర్ సాగర్ నాయక్, మాజీ నాయకుడు శివయ్య, సూర్యతండా సర్పంచ్ కవిత లచ్చిరాం, కిన్నెర హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
జూన్ 19, 2026
సంపుటి : 2 సంచిక : 30
Follow:



# గ్రామ సర్పంచ్ గా సోక్కుల యశోదమ్మ చేసిన సేవలు చిరస్మరణీయం

**తుర్కపల్లి, వార్తా వేదిక సూర్య**

గ్రామ సర్పంచ్‌గా సోక్కుల యశోదమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ సోక్కుల యశోదమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా ఐదు సంవత్సరాల్లో గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు వేయించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, సుస్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,పల్లె పహాడ్ సర్పంచ్ పాంగల పవనిత బాలకృష్ణ ,సర్పంచుల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, కుటుంబ సభ్యులు సోక్కుల బాల్రెడ్డి, సోక్కులపాపిరెడ్డి, సోక్కుల భాస్కర్ రెడ్డి ధర్మారం సర్పంచ్ ధరావత్ రమేష్ నాయక్ ములకలపల్లి సర్పంచ్ బానోతు బులి వీరన్న నాయక్, కొండాపురం మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం,, మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గొడుగు సతీష్ మదిరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బీ .ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

**దేవరకొండ జూన్ 18 (వార్తా వేదిక సూర్య ):-**



దేవరకొండ పట్టణం 11 వార్డు చెందిన గొడుగు సతీష్ మదిరాజ్ నిన్న పెద్దహూర టోల్ గేట్ జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది వారి కుటుంబ సభ్యులకు బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ పరామర్శించారు
ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రముఖ న్యాయవాది గాజుల ఆంజనేయలు, స్థానిక కౌన్సిలర్ ఎస్ కె నవీద్, వజీద్ ఫాష, న్యాయవాది జగదీష్,గుండాల రాజు, రాజు, ఫణిధర్,తదితరులు పాల్గొన్నారు

# నీట్, పరీక్ష నిర్వహణకు జిల్లాలో ఏడు పరీక్ష కేంద్రాలు

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

**నల్లగొండ బ్యూరో, జూన్ 18 (వార్తా వేదిక సూర్య )**

నీట్- 2026 అండర్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షను తిరిగి ఈనెల 21న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణకు గాను జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నల్గొండ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎల్లారెడ్డి గూడ నార్కెట్ పల్లి మండలం, అలాగే నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ,సోషల్ సైన్స్ కళాశాల, సైన్స్ కళాశాల, మరియు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో మొత్తం
7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా ఈనెల 21 న పైన పేర్కొన్న పరీక్ష కేంద్రాలలో 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్
సి ఆర్ పి సి మరియు 2023 బిఎన్ఎస్ చట్టం- 163వ సెక్షన్ల అమలు చేయాలని నల్గొండ నార్కెట్ పల్లి తహసిల్దార్లను ఆదేశించారు .అంతేకాక పరీక్ష నిర్వహించే 21వ తేదీ పరీక్షలు నిర్వహించే సమయమైన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు ఎలాంటి జిరాక్స్ కేంద్రాలు తెరిచి ఉ ఒడకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో కాలువ ఆక్రమణ ప్రదేశాన్ని సందర్శన



**చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య**

చౌటుప్పల్ నుండి నాగారం వలిగొండ రోడ్డులోని సర్వే నెంబర్ 174, 175 & 176 లో ప్రవహిస్తున్న మొండికుంట కాలువ ఆక్రమణ గురించి గురువారం చౌటుప్పల్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆక్రమణ జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించారు . తదుపరి ఈ అక్రమణ గురించి ఆర్డిఓ కి ఇచ్చిన వినతి పత్రం అందజేశారు. లో... గత 2020 సంవత్సరంలో మొండికుంట కాలువ స్థలం ఆక్రమణ గురించి అప్పటి కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి మరియు కలెక్టర్ కు విన్నపించగా వారు 35 మీటర్ ల పొడవుతో కల్వర్టు నిర్మాణం మరియు 100 టవవ్ ల వెడల్పు తో మొండికుంట కాలువ నిర్మాణం జరుగుతుంది అని చెప్పి మొండికుంట కాలువ స్థలం ను ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగింది. కానీ అదే చోట ఇప్పుడు మళ్లీ కనీసం 20 మీటర్ ల పొడవు కూడా లేకుండా కల్వర్టు ను పునర్నిర్మానం చేయడం జరుగుతుంది. మరియు చౌటుప్పల్ పట్టణ 80% కు పైగా మురుగునీరు మరియు వర్షపు నీరు వలిగొండ రోడ్ లోని మొండికుంట కాలువ గుండా ప్రవహిస్తుంది కనుక భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 200 మీటర్ల పొడవుతో కల్వర్టు



పూర్వపు యధాస్థితి ఉండేలా నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. అలాగే 174, 175 & 176 సర్వే నెంబర్ల భూమిలో పరిమితి ని మించి జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ లను రద్దు చేసి అక్కడ జరిగిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని అలాగే సర్వే నిర్వహించి సరిహద్దులను నియమించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులతో వెట్టి చాకిరి



## తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు

**యాదాద్రి భువనగిరి వార్తా వేదిక సూర్య**

ఈ రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించకుండ వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని అధికారంలోకి వచ్చేముందు అనేక వాగ్దానాలు ఇచ్చిందని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లిస్తామని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు ఇస్తామని కార్మిక చట్టాలు అమలు చేస్తామని చేస్తామని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని చెప్పిన మాటలు నేటికీ అమలు చేయడం లేదని అమలు చేయకపోగా కార్మికుల పైన అనేక రకాలైన వేధింపులు జరుగుతున్నాయని ఏళ్ల తరబడిగా అట్టడు కులాలకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు మున్సిపల్ పట్టణాల్లో పారిశుద్ధ కార్మికులుగా ఎలక్ట్రీషన్ గా వాటర్ మెన్ బిల్లుకలెక్టర్ గా తదితర విభాగాల్లో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ ప్రభుత్వా లకు ఆదాయాలను జమ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి లేదని వెంటనే మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఇందిరమ్మ ఇళ్లలో కార్మికులకు ఇండ్ల నిర్మాణ సౌకర్యం కల్పించాలని ప్రతి నెల వేతనం చెల్లించాలని అధికారుల వేధింపులు ఆపాలని కార్మిక చట్టాలు అమలు జరపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ గారు మా పరిధిలో ఉన్న స్థానిక సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మున్సిపల్ వర్కర్స్ అండ్ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఊదరి రామచందర్ ఇటికల భిక్షపతి దండు నరసింహ గాయపాక సామి ఆడపు వెంకటేష్ జిన్నా రాజేష్ ఎం నరేంద్ర శ్రావణ్ చింతల విజయ కొండమడుగు యాదమ్మ మాచర్ల సత్యమ్మ చింతల రాణి తదితరులు పాల్గొన్నారు








# ఘనంగా పెజ్జోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమం

**నల్లగొండ బ్యూరో, జూన్ 18 (వార్తా వేదిక సూర్య )**



నల్లగొండ పట్టణంలోని ఎస్.ఎల్.బి.సి ప్రాంతంలో గల పెజ్జోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ బిషప్ కరణం ధమన్ కుమార్, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఫాదర్ పెజ్జోని స్థాపించిన సంస్థ ద్వారా జరుగుతున్న సేవలను కొనియాడుతూ, వారి తదనంతరం సేవలను కొనసాగిస్తున్న ఎఫ్. ఎస్. ఐ సిస్టర్స్ ను అభినందించారు. ఈ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య పరిసర ప్రాంతాల్లోని చిన్నారులకు విస్తరించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. బిషప్ కరణం ధమన్ కుమార్ మాట్లాడుతూ.. బాల్యం నుంచే క్రమశిక్షణతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , నగర డిప్యూటీ మేయర్ మహ్మద్ అష్రఫ్ అలీ , కథిడ్రల్ పారిష్ ప్రీస్ట్ జి. బాలస్వామి , మాజీ వార్డు సభ్యులు జానయ్య, ఎక్స్ జడ్పీటీసీ కోఆప్షన్ సభ్యులు పసల శౌరయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. లెప్రసీ హెల్త్ సెంటర్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ అంబిక, సిస్టర్ సిసిలీ, సిస్టర్ ఈవ, సిస్టర్ ఆరోక్య మేరి,పెజ్జోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లీమా, సిబ్బంది సిస్టర్ గోరెటీ, సిస్టర్ క్రిస్టీనా, సిస్టర్ కాథరిన్, సిస్టర్ జీనత్, పాఠశాల చిన్నారులు, తల్లి దండ్రులు ఇతరులు పాల్గొని చిన్నారులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు: పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

**నల్లగొండ బ్యూరో, జూన్ 18 (వార్తా వేదిక సూర్య )**

నల్లగొండ మండలం జి.చెన్నారం గ్రామంలో పగిళ్ల జానయ్య-అలివేలు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం గురువారం జరిగింది.నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు.గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు త్వరగా పూర్తి చేసుకుని గృహప్రవేశం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఫరక్, జి చెన్నారం మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న యాదవ్,జిల్లపల్లి వెంకన్న, సత్తయ్య,జిల్లపల్లి శ్రీను, సైదులు,గిరి,మైసయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




### వయోవృద్ధులను ఆప్యాయంగా పలకరించి..

# యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్

**నల్లగొండ బ్యూరో, జూన్ 18 (వార్తా వేదిక సూర్య ) :**

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలతో మమేకమై, వారి కష్టసుఖాల్లో





భాగస్వామిగా ఉంటూ ఆప్యాయతకు, ప్రేమకు చిరునామాగా నిలుస్తున్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే ని పనిమీద కలవడానికి వెలిమినేడు గ్రామానికి చెందిన ఇద్దరు వయోవృద్ధులు ఆయన నివాసానికి వచ్చారు. వారిని చూసిన వెంటనే ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి, "ఇంత ఉదయమే వచ్చారు.. టిఫిన్ చేశారా ?" అని అడిగారు. వారు ఇంకా టిఫిన్ చేయలేదని చెప్పడంతో వెంటనే వారిని ఇంట్లోకి ఆహ్వానించారు. అనంతరం తానే స్వయంగా టిఫిన్ వడ్డించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజల అవసరాలు, ఆకలి, సమస్యలను గుర్తించి స్పందించాలనే భావనతో వ్యవహరించిన ఎమ్మెల్యే ఈ చర్య అందరిని ఆకట్టుకుంది. "ప్రజలంతా నా కుటుంబ సభ్యులే" అనే భావనతో వేముల వీరేశం చూపిన ఈ ఆత్మీయత, మానవత్వం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎమ్మెల్యే నిరాడంబరత, ప్రజల పట్ల ఉన్న ప్రేమాభిమానాలకు ఇది మరో నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య
- మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం
- కోసం నల్లగొండలో నిరసన దీక్షలు ప్రారంభం

**నల్లగొండ బ్యూరో, జూన్ 18 (వార్తా వేదిక సూర్య ) :** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండో పీఆర్సీ ద్వారా కనీస వేతనాన్ని రూ. 26 వేలుగా నిర్ణయించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ చేయడంతో పాటు కనీస





వేతనాన్ని రూ. 26 వేలుగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది గంటల ఒక పూట పని విధానం అమలు చేయాలని కోరారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ఇంటి స్థలం కలిగిన పేద మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఇవ్వాలని తదితర కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. దీక్షల అనంతరం కార్మికుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర కు వినతిపత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ కార్మికుల ఉద్యమానికి ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ఉద్యోగులు ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకాయల సంతోష్, పట్టణ సహాయ కార్యదర్శి బందుల లింగయ్య, చిక్కుల రాములు, దాసరి లక్ష్మమ్మ, తీగల ఎల్లమ్మ, శ్రావణ్ కుమార్, పాలడుగు వెంకటేశం, సంద భాగ్యలక్ష్మి, పేర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్



**వలిగొండ: జూన్ 18 (వార్తా వేదిక సూర్య ) :** వలిగొండ మండల కేంద్రంలోని అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి భాస్కర్ కి ఏఐవైఎఫ్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాల చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రైవేట్ పాఠశాలలలో బుక్స్, యూనిఫామ్ తదితర వస్తువుల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని వారు మండిపడ్డారు వెంటనే ప్రవేటు పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలని ఎంఈఓ కి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహాచారి, ఏఎస్ఎఫ్ జిల్లా నాయకులు సూరారం కళ్యాణ్, ఏఐఎస్ఎఫ్ మండలం నాయకులు బాలగోని మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ జూన్ 18, (వార్తా వేదిక సూర్య):-** కొండమల్లేపల్లి మండలానికి చెందిన మంత్రియా తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామావత్ వాస్రాం గారి కుమార్తె వివాహ వేడుక కొండమల్లేపల్లి పట్టణం (దేవరకొండ రోడ్డు) సమీపంలోని జనప్రియ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ వివాహ వేడుకకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వధూవరులు పరస్పర ప్రేమాభిమానాలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను అభినందించి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంగీత -- సురేష్, మాజీ సర్పంచ్ అరుణ సక్రు నాయక్, కోలుముంతల పహాడ్ సరస్వతి రవి నాయక్, బంజారా అధ్యక్షుడు లాలునాయక్, మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, జేమ్లా నాయక్, రమేష్, దన్కోటి, మంగులాల్, చందర్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు



# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసులోవాలి

**మోత్కూరు, జూన్ 18 ( వార్త వేదిక సూర్య ):** ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలశాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలల్లో తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాలలోనే పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల చదువుల కోసం రెక్కలు ముక్కలు చేసుకొని కష్ట పడుతుంటే వారి శ్రమను ప్రైవేట్ పాఠశాలలు యజమాన్యాలు ఫీజుల రూపంలో, యూనిఫామ్, టై ,బెల్ట్ ,పేరుతో విచ్చలవిడిగా వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రైవేట్ పాఠశాలలు అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తున్న పట్టించుకోవడం లేదన్నారుఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చిప్పలపల్లి వంశీ, జిట్టా గౌతమ్, కరుణాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న కార్పొరేటర్లు

**నల్లగొండ బ్యూరో, జూన్ 18 (వార్తా వేదిక సూర్య ):** నల్లగొండ కార్పొరేషన్ లోని పలు డివిజన్ల కార్పొరేటర్లు ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగొండ కార్పొరేషన్ ప్రజలు ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో 2 వ డివిజన్ కార్పొరేటర్ పెరిక యాదయ్య, 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరి -అశోక్ చంద్ర, 4 వ డివిజన్ రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, 6 వ డివిజన్ కార్పొరేటర్ కుందూరు దీపిక ప్రవీణ్ రెడ్డి, 9 వ డివిజన్ కార్పొరేటర్ బాణావత్ దీప్లా నాయక్, 15 వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డి రమేష్, 24 వ డివిజన్ కార్పొరేటర్ గోపగోని స్వాతి రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
జూన్ 19, 2026
సంపుటి : 2, సంచిక : 30
Follow:





# రైతులకు కందులు విత్తనాల చిరు సంచుల పంపిణీ

**మోత్కూరు, జూన్ 18 ( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు,అడ్డగూడూరు మండలాల్లోని రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కందుల విత్తనాల చిరు సంచుల (కిట్ల) ను గురువారం స్థానిక గెస్ట్ హౌస్ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాస్త్రీయ పద్ధతులల్లో సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.అనంతరం మోత్కూరు, అడ్డగూడూరు వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ రైతులకు విత్తనాల వినియోగం, పంటల సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, వర్షాధార పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు వ్యవసాయ అధికారులు ఎంపిక చేసిన రైతులు బుషిపాక మత్యగిరి , ఆంజనేయులు , బోడ ఉపేందర్ లు విత్తన కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి మోత్కూరు,మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి అడ్డగూడూరు మండల వ్యవసాయ అధికారి పి. పాండురంగాచారి వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్. సింహ ప్రసాద్, ముశిపట్ల సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండ విజయ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# నూతన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం




**మోత్కూరు, జూన్ 18 ( వార్త వేదిక సూర్య) :** మండలంలోని పాలడుగు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా చేరిన నర్సరీ, ఒకటవ తరగతి విద్యార్థులకు గురువారం.సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు సరస్వతి దేవికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన విద్యార్థులకు సాంప్రదాయ బద్దంగా అక్షరాభ్యాసాన్ని ఉపాధ్యాయులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేరెడ్ల కమలాకర్ రెడ్డి, ఏ ఏ పీ సి చైర్మన్ శైలజ, ఉపాధ్యాయులు వెంకటగిరి, రాములు, విజయ, ప్రశాంతి, విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు అందించాలి

**- జూన్ 20న ఇందిరాపార్క్ ముందు న్యాయవాదుల ధర్నా**

**రామన్నపేట (వార్తా వేదిక సూర్య )జూన్ 18**
రామన్నపేట తెలంగాణ రాష్ట్రంలో నమోదు చేసుకున్న న్యాయవాదులకు మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో జూన్ 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఈరోజు రామన్నపేట బార్ అసోసియేషన్ హాల్‌లో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. మజీద్, కార్యదర్శి యాదాసు యాదయ్య కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశం లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి మాట్లాడుతూ, 2019 తర్వాత నమోదు చేసుకున్న వేలాది మంది న్యాయవాదులు ఇప్పటికీ హెల్త్ కార్డుల ప్రయోజ నాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి న్యాయవాదికి, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కల్పిం చే విధంగా హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే ఆరోగ్య బీమా పరిమి తిని పెంచడం, కుటుంబ సభ్యులు మరియు తల్లిదండ్రులను కూడా బీమా పరిధిలో కి తీ సుకురావడం, రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఆసుపత్రులను ఎంపానెల్ చేయడం, అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌కు అదనపు నిధులు కేటాయించడం వంటి డిమాండ్ల సాధన కోసం న్యాయవాదు లంతా ఐక్యంగా జూన్ 20న జరిగే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాలరాజు,కునూరు శ్రీనివాస్, నోముల స్వామి, జెల్లా రమేష్ గడ్డం నరసింహ ,గాలి సుదర్శన్, శంకర్, అంకం నరేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదంలో సందీప్ మృతి

**- అంతిమయాత్రలో సైతం పాల్గొన్న ఎమ్మెల్యే సామేల్**



**మోత్కూరు, జూన్ 18 (వార్త వేదిక సూర్య ):**ఈ నెల 17న వెలిమినేడు రోడ్డు ప్రమాదంలో ఆకాల మృతి చెందిన మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఏలుగు పార్వతమ్మ యాదయ్య ఏకైక కుమారుడు సందీప్ ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,అధైర్య పడవద్దని ,తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం సందీప్ అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండు యాదగిరి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 18/వార్త వేదిక సూర్య :-** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం రోజున హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ నెల 25న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఉప సర్పంచ్‌ల సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి, పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లకు తగిన అధికారాలు, గౌరవ వేతనం, సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమైనప్పటికీ, వారికి తగిన గుర్తింపు, అధికారాలు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఉప సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌లందరు ఈ నెల 25న ఇందిరాపార్క్‌లో జరిగే ధర్నాకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురగంటి శ్రీధర్ రెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాసాల లింగస్వామి యాదవ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మజ్జిగ నరేష్ చిన్నం బాలరాజు మండల పోరా అధ్యక్షులు వెంకటేష్ నాయక్ సత్యం కిషోర్ వివిధ గ్రామాల ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు...



# ఈదురుగాలికి ఇంటిపై కూలిన చెట్టు





**రామన్నపేట (వార్త వేదిక సూర్య) జూన్ 18 :** రామన్నపేట బుధవారం రాత్రి వీచిన ఈదురుగాలికి మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న గంజి సుగుణమ్మ ఇంటిపై చెట్టు కూలడంతో ఇంటి పైకప్పు రేకులు పగిలి ఇంటి లోపలికి కొమ్మలు పడిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులు భోజనం చేస్తుండగా ఇంటి పైకప్పు సిమెంట్ రేకులు, చెట్టుకొమ్మలు ఒక్కసారిగా పడడంతో కుటుంబ సభ్యులు భయాందోళన గురయ్యారు ఒక చిన్న అమ్మాయికి తప్ప ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంటి పైకప్పు ధ్వంసం అయినందున ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఇంటి యజమానురాలు గంజి సుగుణమ్మ ప్రభుత్వాన్ని కోరారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**